MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక






ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 287 | శనివారం 9 ఆగస్టు 2025 | పేజీలు : 4 | వెల : 3/-

## ఆదివాసీల అభివృద్ధితోనే
# రాష్ట్రాభివృద్ధి



- అవకాశాలు కల్పిస్తే అధ్భుతాలు సృష్టిస్తారు
- ఆదివాసీలంటే గుర్తొచ్చేది సహజ నైపుణ్యం, సామర్థ్యం
- అదనంగా లక్ష ఎకరాల్లో కాఫీ ప్లాంటేషన్
- టూరిజం క్లస్టర్లుగా అరకు, లంబసింగి, మారేడుమిల్లి
- గ్రామీణ ఆవాస్ యోజన కింద ఆదివాసీలకు 54 వేల ఇళ్లు నిర్మిస్తాం
- రూ.482 కోట్లతో 5 మల్టీస్పెషాలిటీ ఆస్పత్రులు
- రద్దైన జీవో నంబర్ 3 స్థానంలో ప్రత్యామ్నాయ మార్గాల్లో గిరిజనులకు మేలు

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి పాడేరు**

ఆదివాసీలు అన్ని విధాలా అభివృద్ధి చెందితేనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని గిరి పుత్రుల్లో మరింత చైతన్యం తీసుకురాగలిగితే అభివృద్ధికి ఢోకా ఉండదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఎన్టీఆర్ శ్రీకారం చుట్టగా దాన్ని తాను కొనసాగిస్తున్నానని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో స్థానిక గిరిజనులకే ఉద్యోగాలు కల్పించేందుకు గతంలో తాము జీవో నెంబర్ 3 తీసుకొస్తే గత ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా ఆ జీవోలు రద్దయ్యాయని, రద్దైన జీవో నం బర్ 3 స్థానంలో ప్రత్యామ్నాయ మార్గాల్లో గిరిజనులకు మేలు చేస్తామన్నా రు. అల్లూరి జిల్లా పాడేరు మండలం వంజంగిలో - మిగతా3లో

## బీజేపీ-కాంగ్రెస్
# రెండు ఒకటే



- 'అందుకే బండి సంజయ్‌ను అధ్యక్ష పదవి నుంచి తొలగించారు'
- కేంద్ర ఎన్నికల సంఘాన్ని భాజపా జేబులో పెట్టుకొని తిరుగుతోంది
- ప్రతినెల కొన్ని నియోజకవర్గాల్లో జనహిత పాదయాత్ర చేస్తా
- ఈ నెల చివరి వారంలో దీనికి రెండో దశ ఉంటుంది

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి హైదరాబాద్**

ఏఐసీసీ ఆదేశాల మేరకే జనహిత పాదయాత్ర చేస్తున్నామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. ఈ పాదయాత్రకు పెద్దఎత్తున స్పందన వచ్చిందన్నారు. మీడియాతో చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడారు. ప్రతినెల కొన్ని నియోజకవర్గాల్లో జనహిత పాదయాత్ర చేస్తానన్నారు. ఈ నెల చివరి వారంలో దీనికి రెండో దశ ఉంటుందని పేర్కొన్నారు. అనివార్య కారణాల వల్ల దిల్లీ ధర్నాకు ఖర్గే, రాహుల్ గాంధీ రాలేకపోయారని తెలి పారు. "కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యలపై ఏఐసీసీ పరిశీలన చేస్తోం ది. కొండా మురళి వ్యవహారం త్వరలో ముగిసిపోతుంది. అనిరుద్‌రెడ్డికి షోకాజ్ నోటీసు ఇచ్చారు.. వివరణ కూడా తీసుకున్నాం. - మిగతా3లో



## వివేకా హత్య కేసు.. ఆ సమయంలో సీబీఐకి ఎందుకు అప్పగించలేదు?'

- అసలు వివేకా హత్య కేసు చంద్రబాబు హయాంలో జరిగింది
- కూటమి ప్రభుత్వం ఏర్పడి 14 నెలలైందని, మరి వివేకా హత్య కేసును సీబీఐకి అప్పగించకుండా ఎందుకు జాప్యం చేస్తున్నారు
- శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ




## ఆర్టీసీ సిబ్బంది పని తీరు అద్భుతం

- తెలంగాణ హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగానే స్థానిక ఎన్నికలు
- ముస్లిం రిజర్వేషన్ల అంశాన్ని తమ ప్రభుత్వం ఎక్కడా పేర్కొనలేదు
- రాష్ట్ర అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ల బిల్లు పెట్టినప్పుడు బీజేపీ నేతలు మద్దతు ఇచ్చారు
- ఇప్పుడు కావాలనే బీజేపీ నేతలు రాద్ధాంతం చేస్తున్నారు
- రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

## గిరిజనలు అభివృద్ధి చెందితే
# రాష్ట్రాభివృద్ధి సాధ్యం

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- మెలియాపుట్టిలో ఐటీడీఏ ఏర్పాటు చేస్తాం
- పాతపట్నంలో నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటుకు చర్యలు



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి విశాఖపట్నం**

గిరిజనలు అభివృద్ధి చెందితే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని గౌరవ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారు అన్నారు. శ్రీకాకుళం జిల్లా పాతపట్నంలో నిర్వహించిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవ కార్యక్రమానికి మంత్రి వర్యుల ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత నేత - మిగతా3లో



## రాయలసీమ బౌలర్లపై
# విరుచుకుపడ్డ అశ్విన్

- రాయల్స్ ఆఫ్ రాయలసీమ పై విజయం సాధించిన విజయవాడ సన్ షైనర్స్
- 16.5 ఓవర్ల కి మూడు వికెట్ల నష్టానికి 200 పరుగులు కొట్టిన విజయవాడ సన్ షైనర్స్
- తృటిలో సెంచరీ మిస్ చేసుకున్న అశ్విన్ హెబ్బర్, 48 బంతుల్లో 98 పరుగులు 48 బంతుల్లో 9 సిక్స్ లు, 6 ఫోర్లు







**అంకుశం స్పోర్ట్స్ ప్రతినిధి విశాఖపట్నం ఆగస్టు 9**

ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆంధ్ర ప్రీమియర్ లీగ్ ఫోర్ లో రాయల్ రాయల్ ఆఫ్ రాయలసీమ జట్టుపై విజయవాడ సన్ షైనర్స్ జట్టు 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది విజయవాడ విజయవాడ సన్ షైనర్స్ జట్టుకెప్టెన్ అశ్విన్ హేబర్ అద్భుత బ్యాటింగ్ ప్రదర్శనతో కేవలం 48 బంతుల్లో 9 సిక్సర్లు నాలుగు ఫోర్లతో 98 పరుగులు సాధించి జట్టు విజయానికి కృషి చేశారు అతనికి తోడుగా పూర్ణ తేజ 77 పరుగులు సాధించి జట్టు విజయానికి కృషి చేశారు అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్ మొదట ఫీలింగ్ ఎంచుకున్న విజయవాడ జట్టు - మిగతా2లో

# గిరిజనలు అభివృద్ధి చెందితే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

-మొదటిపేజీ తరువాయి

నందమూరి తారక రామారావు గారు 1982లో గిరిజనుల అభ్యున్నతి కోసం ఐటీడీఏ వ్యవస్థను ఏర్పాటు చేశారని అన్నారు. అప్పటి నుంచి గిరిజనులకు విద్య, వైద్య, మౌళిక సదుపాయాల కల్పనకు అధిక ప్రధాన్యత ఇచ్చారని అన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఏడాదిలో రాష్ట్రంలో గిరిజన ప్రాంతాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పనకు రూ. 1000 కోట్ల రూపాయాలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఇప్పటికే రూ. 230 కోట్ల రూపాయలు తాగునీరు సౌకర్యం కోసం నిధులు మంజూరు చేశామని అన్నారు. చిన్న తరహ పరిశ్రమను ఏర్పాటు చేస్తున్నటు తెలిపారు.వాటితో పాటు పరిసర ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. తద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. గిరిజన యువతకు స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని అన్నారు, ఉపాధి అవకాశాలు పొందేందుకు అవసరమైన శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ప్రత్యేకంగా నైపుణ్య శిక్షణ కేంద్ర ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమాన్ని సమాంతరంగా తీసుకు వెలుతున్నామని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం హామీలన్ని అమలు చేశామని,తల్లికివందనం,అన్నదాత సుఖీభవ, మహిళలకు గ్యాస్‌సిలెండర్,పింఛన్లు పెంపు, అమలు చేశామని అన్నారు. ఈ నెల 15న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఒక్క పింఛన్లుకు రూ.32వేల కోట్లు ఖర్చు అవుతుందని అన్నారు. గిరిజన గ్రామాలకు ఇప్పటికే 200 యూనిట్లు విద్యుత్ ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. రానున్న రెండు




సంవత్సరాల్లో అన్ని గిరిజన గ్రామాల్లో అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. ఫోన్లు సిగ్నల్ వ్యవస్థను మెరుగు పరిచేందుకు ఇప్పటికే రూ.4 కోట్లతో బీఎస్ఎన్ఎల్ టవర్లు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఉపాధి అవకాశాలు పొందేందుకు 2014-2019 సంవత్సరంలో రుణాలు మంజూరు చేశామని గత ప్రభుత్వం వాటిని రద్దు చేసిందని విమర్శించారు.

కార్యక్రమంలో శాసన సభ్యులు బి.రమణమూర్తి, మామిడి గోవిందరావు, జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్ ఆర్డీవో కృష్ణమూర్తి,ఆదివాసీ సంఘ ప్రతినిధులు, పాల్గొన్నారు.

గత ప్రభుత్వం జిల్లాల విభజన అస్తవ్యస్తంగా చేశారు

గత ప్రభుత్వం జిల్లాల విభజన అస్తవ్యస్తంగా చేశారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు, గిరిజన గ్రామాల్లో ఐదేళ్లలో ఒక్క అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేవదని అన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నా భిన్నం చేశారని అన్నారు. రూ. 10 లక్షల కోట్లు అప్పులు చేశారని ఆరోపించారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయలేదని, ఎంతమంది ఉన్నా అందరికీ అమ్మ ఒడి ఇస్తామని చెప్పి ఒక్కరి మాత్రమే ఇచ్చారని అన్నారు. గత ఐదేళ్లలో ఇటు వంటి కార్యక్రమాలు చేపట్టలేదని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టాక మల్లి ప్రారంభించామని అన్నారు. జిల్లా విభజనలో మన్యంకు వెల్లిన ఐటీడీఏను కొత్తగా మెలియాపుట్టిలో ఐటీడీఏ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని అన్నారు.

# ఆదివాసీల అభివృద్ధితోనే రాష్ట్రాభివృద్ధి

-మొదటిపేజీ తరువాయి

శనివారం నిర్వహించిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. వంజంగిలో వనదేవత మోదకొండమ్మ ఆలయాన్ని ముఖ్యమంత్రి దర్శించుకున్నారు. అనంతరం గ్రామ సమీపంలో కాఫీ తోటలను పరిశీలించి, గిరిజన సంప్రదాయ వేడుకలను తిలకించారు. ఆదివాసీ ఉత్పత్తులతో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. టూరిజం అభివృద్ధిపై తీసుకుంటున్న చర్యలు, ప్రాజెక్టుల వివరాలను గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.

**గిరిపుత్రుల మధ్య ఉండటం సంతోషాన్నిస్తోంది**

'ఈ రోజు రెండు ప్రత్యేకతలు ఉన్నాయి. అంతర్జాతీయ గిరిజన దినోత్సవం%ౌ%అన్నా చెల్లెళ్ల అనుబంధం చాటే రాఖీ పండుగ. ఇలాంటి పవిత్రమైన రోజున పాడేరులో ఇలా గిరిపుత్రులు మధ్యలో ఉండటం నాకు సంతోషాన్నిస్తోంది. పేదలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించాలనే లక్ష్యంతో కష్టపడుతున్నాను. గతంలో పాడేరు రావాలనుకున్నా వాతావరణం అనుకూలించక రాలేకపోయాను. ఏజెన్సీ అంటే దేవుడు సృష్టించిన అద్భుతం. ఇక్కడికి వస్తున్న సమయంలో కొండలు, పచ్చటి వాతావరణం చూశాను. మళ్లీ జన్మ ఉంటే ఇక్కడ పుట్టాలని ఉంది. విత్తన పండుగలు, సంక్రాంతి వరకూ ఎంతో పవిత్రంగా జరుపుకుంటారు. గత పాలకులు ఈ ప్రాంతాన్ని పట్టించుకోకపోవడంతో అనేక ఇబ్బందులు వచ్చాయి. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారు... దాన్ని నేను కొనసాగిస్తున్నాను' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

**ఉచితంగా సోలార్ రూఫ్‌టాప్**

'గిరిజనుల సంక్షేమంతో పాటు ఆ ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. గతంలో ఐఏఎస్ అధికారులను ప్రాజెక్ట్ ఆఫీసర్లుగా నియమించి ఐటీడీఏలను బలోపేతం చేశాం. రాష్ట్రంలో ఎస్టీలు 28.32 లక్షలు కాగా అందులో సుమారు 8.41 లక్షలు గిరిజన కుటుంబాలు ఉన్నాయి. 3,77,051 మంది గిరిజనులకు ప్రతినెలా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఇస్తున్నాం. పక్క రాష్ట్రాలు చత్తీస్గఢ్, ఒడిశాలో ఎంత పెన్షన్ ఇస్తున్నారో ఒకసారి గమనించండి. గిరిజనులకు పింఛన్ల కోసమే ఏడాదికి రూ.1,595 కోట్లు ఖర్చు చేస్తున్నాం... ఇదీ గిరిజనుల సంక్షేమంపై మా చిత్తశుద్ధి. 4.82 లక్షల గిరిజనుల గృహాలకు నెలకు 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇస్తున్నాం. త్వరలోనే సోలార్ రూఫ్ టాప్ ఉచితంగా ఏర్పాటు చేసేందుకు శ్రీకారం చుడతాం' అని సీఎం హామీ ఇచ్చారు.

**మట్టిలో మాణిక్యాలు గిరి పుత్రులు**

'మన గిరిజన బిడ్డలు మట్టిలో మాణిక్యాలు. అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టిస్తారని నమ్మాను. తల్లికి వందనం పథకం ద్వారా 1 నుండి 12వ తరగతి వరకు చదువుతున్న 4,86,803 మంది గిరిజన విద్యార్థులకు రూ.642 కోట్లు తల్లుల ఖాతాలో వేశాం. ఏజెన్సీ పరిధిలోని స్కూళ్లు, కాలేజీల్లో చదువుతున్న 1,76,796 మంది గిరిజన విద్యార్థులు కోసం ఏడాదికి రూ.1,337 కోట్లు ఖర్చు చేస్తున్నాం. గిరిజన యువత కోసం స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటు చేసి పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్, హస్తకళల తయారీ, ఈ-కామర్స్ విక్రయాలపై శిక్షణ ఇస్తున్నాం. నిన్ననే విద్యాశాఖ మంత్రి 373 నూతన భవనాల నిర్మాణానికి రూ.45 కోట్లు విడుదల చేశారు' అని సీఎం చంద్రబాబు వివరించారు.

**గిరిజన ప్రాంతాల్లో మల్టీ స్పెషాల్టీ ఆస్పత్రులు**

'ఆదివాసీల ఆరోగ్యంపై కూటమి ప్రభుత్వం శ్రద్ధ తీసుకుంటోంది. గిరిజన గ్రామాల్లో వైద్యానికి వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నాం. 1,487 మంది సికిల్ సెల్ రోగులకు నెలకు రూ.10,000 పింఛన్ ఇస్తున్నాం. గర్భిణీలకు పోషకాహార ప్యాకేజీలు, రవాణా సదుపాయం అందిస్తున్నాం. డోలీ మోతలు లేకుండా 76 బర్త్ వెయిటింగ్ హాల్స్ బలోపేతం చేశాం. 35 కొత్త భవనాలు నిర్మాణంలో ఉండగా 15 మరమ్మతులు చేస్తున్నాం. 122 ఫీడర్ అంబులెన్సులు ఏర్పాటు చేశాం. రూ.482 కోట్లతో గిరిజన ప్రాంతాల్లో 5 మల్టీస్పెషాలిటీ హాస్పిటల్స్ ఏర్పాటు చేస్తున్నాం' అని సీఎం చంద్రబాబు తెలిపారు.

**అరకు కాఫీ అంటే ఒక బ్రాండ్**

'అరకు కాఫీ ప్రపంచవ్యాప్తం కావాలి. అరకు కాఫీ నేను ప్రమోట్ చేసిన బ్రాండ్. ప్యారిస్‌లో కూడా అరకు కాఫీ స్టాల్ ఏర్పాటు చేశాం. పాడేరు ఏజెన్సీలోని 11 మండలాల్లో 2.58 లక్షల ఎకరాల్లో కాఫీ సాగు అవుతోంది. దీనిపై 2.46 లక్షల మంది ఆధారపడి జీవిస్తున్నారు. మరో లక్ష ఎకరాల్లో కొత్తగా కాఫీ తోటలు పెంచాలని ప్రయత్నం చేస్తున్నాం. అలాగే 1.80 లక్షల ఎకరాల్లో చెర్రీ సాగు చేసి 90,000 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సాధిస్తున్నారు. మన గిరిజన రైతన్నలు మామిడి, సపోటా, జీడిపప్పు, పనస, నేరేడు, నిమ్మ, సీతాఫలమే కాదు కుంకుమవంటి పంటలు సాగుచేసి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఒకప్పుడు ఏజెన్సీ అంటే గంజాయి ప్రాంతమని చెడుగా భావించేవారు. గత ప్రభుత్వం స్వచ్ఛమైన ఏజెన్సీలను కలుషితం చేసింది. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక ఏజెన్సీలోనే కాదు రాష్ట్రంలో ఎక్కడా గంజాయి మాట వినపడటంలేదు' అని సీఎం చంద్రబాబు తెలిపారు.

**రోడ్ల నిర్మాణంతో గిరిజనుల ఇక్కట్లు తీరుస్తాం**

'ఏజెన్సీ ప్రాంతంలో రోడ్లు నిర్మించి గిరిజనుల ఇక్కట్లు తీరుస్తాం. నేషనల్ హైవే సంస్థ ఆధ్వర్యంలో ఏడాదిలో రూ.200 కోట్లతో 203 గిరిజన గ్రామాలకు 269 కి.మీ. మేర బీటీ రోడ్లు వేశాం. ప్రస్తుతం గిరిజన జిల్లాల మీదుగా 515 కి.మీ. పొడవున రూ.8,570 కోట్ల విలువైన జాతీయ రహదారుల పనులు జరుగుతున్నాయి. వీటిలో పాడేరు%-%గొండిగూడ, కొయ్యూరు%-%చాప్రతిపాలెం, చింతపల్లి, రంపచోడవరం%-%కొయ్యూరు %చీఎ-516జు% విస్తరణ పనులు, రాయపూర్%-%విశాఖపట్నం సెక్షన్ %చీఎ-130జణ%, భద్రాచలం%-%కుంట%చీఎ-%30 సెక్షన్, లంబసింగి%-%పాడేరు, చింతూరు%-%మోటు సెక్షన్లు, పాడేరు బైపాస్, కొత్త ఫ్లై ఓవర్లు ఉన్నాయి' అని సీఎం తెలిపారు.

**విజయవాడ, తిరుపతి, విశాఖలో స్టడీ సర్కిళ్లు**

'పోటీ పరీక్షలకు ఎస్టీ విద్యార్థులను సిద్ధం చేయడానికి రూ.4.5 కోట్లు ఖర్చు చేస్తున్నాం. విశాఖ, విజయవాడ, తిరుపతిలో స్టడీ సర్కిళ్లు ఏర్పాటు చేస్తున్నాం. రూ.150 కోట్లతో రెసిడెన్షియల్ పాఠశాల భవనాలు వసతి గృహాలుగా మార్చుతున్నాం. రూ.64 కోట్ల వ్యయంతో ఐటీడీ పాడేరులో 418 పాఠశాల భవనాల నిర్మాణాలు చేపట్టాం. పాడేరులో ప్రభుత్వ మెడికల్ కాలేజీతో పాటు ఆస్పత్రి నిర్మాణం చేపట్టాం. ఐటీడీఏ రంపచోడవరంలోని వై రామవరం మండలాన్ని పరిపాలనా సౌలభ్యం కోసం 2 మండలాలుగా విభజించాలని నిర్ణయం తీసుకున్నాం. వీటితో పాటు రూ.50 కోట్లతో సీతంపేట, పార్వతీపురం, రంపచోడవరం, కేఆర్‌పురం, శ్రీశైలం ఐటీడీఏ పరిధిలో మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులు నిర్మిస్తున్నాం. త్వరలోనే వీటిని పూర్తి చేసి గిరిజనులకు అందుబాటులోకి తెస్తాం.' అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**ఎన్ని ఇబ్బందులున్నా సూపర్ సిక్స్ హామీల అమలు**

'ఆర్థిక సమస్యలు ఉన్నా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. ఆగస్టు 15 నుంచి స్త్రీశక్తి పథకం ద్వారా ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నాం. మా గిరిజన ఆడబిడ్డలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణం చేయవచ్చు. రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశాం. ఏజెన్సీలో 7 క్యాంటీన్ల ద్వారా భోజనం అందించే ఏర్పాట్లు చేస్తున్నాం. ఈ నెలాఖరున మెగా డీఎస్సీ ద్వారా టీచర్ల నియమాకం భర్తీచేస్తాం. ఇప్పటికే రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూలు కుదుర్చుకున్నాం. ఈ పెట్టుబడుల ద్వారా 9 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. 5 వేల మంది గిరిజన మహిళలకు ఏడాదికి రూ.లక్ష ఆదాయం వచ్చేలా చేస్తాం' అని ముఖ్యమంత్రి అన్నారు.

**గిరిజన యూనివర్సిటీని పూర్తి చేస్తాం**

1483 గిరిజన హ్యాబిటేషన్లకు రూ.2,850 కోట్ల వ్యయంతో గ్రామీణ సడక్ యోజన కింద ప్రతి ఊరికి రోడ్డు వేస్తాం. రూ.1938 కోట్ల వ్యయంతో ఐటీడీఏలో గిరిజనుల ఆదాయం పెంచే మార్గాలు చూపిస్తాం. రూ.8575 కోట్లో వ్యయంతో 515 కిలోమీటర్ల రహదారులు పూర్తి చేస్తాం. రూ.19,411 కోట్లతో 472 కిలోమీటర్లు అంతర్జాతీయ ప్రమాణాలతో రోడ్లు వేస్తాం. ఎకో టూరిజం కోసం రూ.10 కోట్లు మంజూరు చేస్తాం. విజయనగరం జిల్లా కురుపాంలో ట్రైబల్ ఇంజనీరింగ్ కాలేజ్ పనులు జరుగుతున్నాయి. విజయనగరం జిల్లాలో 519 ఎకరాల్లో ట్రైబల్ యూనివర్సిటీ నిర్మాణం త్వరితగతిన పూర్తిచేస్తాం.' అని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

**టూరిజం క్లస్టర్లుగా అరకు, లంబసింగి, మారేడుమిల్లి**

అరకు, లంబసింగి, మారేడుమిల్లి ప్రాంతాలను టూరిజం క్లస్టర్లుగా తయారుచేస్తాం. రాబోయే రోజుల్లో స్థానికంగా 1000 వరకూ హోమ్ స్టేలు ఏర్పాటు చేసుకునేలా ఆర్థిక సాయం చేస్తాం. పాడేరులో మోదకొండమ్మ ఆలయం అభివృద్ధికి రూ.2 కోట్లు మంజూరు చేస్తున్నాం. స్థానికంగా మహిళా శిశు సంక్షేమం కింద 96 అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు చేస్తాం. విశాఖ జిల్లాలో గిరిజనులందరికీ గ్రామీణ ఆవాజ్ యోజన కింద 54 వేల ఇళ్లు మంజూరు చేస్తాం. బాబాయిని చంపి నెపం నాపై వేద్దామని కుట్ర చేసిన వారి ఆటలు ఇక సాగనివ్వను. వారి ముసుగులు తొలగించి మీకు రక్షణ కల్పిస్తాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

## రాయలసీమ బౌలర్లపై విరుచుకుపడ్డ అశ్విన్

-మొదటిపేజీ తరువాయి

మొదట బ్యాటింగ్ చేసిన రాయల్స్ ఆఫ్ రాయలసీమ జట్టు 26లలో కేవలం 1977 పరుగులు సాధించి ఏడు వికెట్ల కోల్పోయింది అందులో పి అవినాష్ కేవలం 39 బంతుల్లో 96 పరుగులు సాధించారు అందులో 11 సిక్సర్లు నాలుగు ఫోర్లు కొట్టారురాయలసీమ జట్టు మరొక రంజి క్రీడాకారుడు గిరినాథ్ రెడ్డి చివర్లో అద్భుత బ్యాటింగ్ ప్రదర్శన చేశారు కేవలం 23 బంతుల్లో మూడు సిక్సర్లు ఐదు ఫోర్ లతో 49 పరుగులు చేసి జట్టు భారీ స్కోర్ చేయడంలో దోహదపడ్డారు 198 పరుగుల విజయ లక్ష్యంతోబ్యాటింగ్ ప్రారంభించిన విజయవాడ సన్ షైనర్స్ జట్టు కేవలం 3 వికెట్లు కోల్పోయి విజయానికి కావాల్సిన 198 పరుగులు సాధించి మొదటి విజయాన్ని సాధించింది మ్యాచ్ అనంతరం ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బహుమతులు ప్రధానం జరిగింది

ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ అందుకున్న అశ్విన్ హెబ్బర్

అశ్విన్ హెబ్బర్ అవార్డ్ అందించిన విజయవాడ సన్ షైనర్స్ ఓనర్స్ వై.రవిశంకర్,నిత్యా జాస్తి, అందజేశారు

క్యాచ్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ అందుకున్న యడ్ల వాసువాసుకి అవార్డ్ అందించిన గోల్డ్ మెడల్ ఎలక్ట్రికల్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ ఆతీష్ జైన్ అందజేశారు

లిబెస్ట్ ఎకానమీ అవార్డ్ అందుకున్న ఎ.లలిత్ మోహన్ కు అందజేశారులలిత్ మోహన్ కి అవార్డ్ అందించిన పీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ మెంబర్ డి.అస్కార్ వినోద్ కుమార్

పవర్ ఫుల్ స్ట్రైకర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ అందుకున్న పైలా అవినాష్

లిఅవినాష్ కి అవార్డ్ అందించిన ఏసీఏ వైస్ ప్రెసిడెంట్ పి.వి.ఆర్ ప్రశాంత్ అందజేశారుఅవార్డ్ విన్నర్స్ కి పది వేల రూపాయల చెక్కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ విన్నర్ కి చెక్కుతో మెడల్ బహుకరణవిజయవాడ సన్ షైనర్స్ బ్యాటింగ్ వివరాలు : ఎమ్.వంశీ కృష్ణ (వికెట్ కీపర్ ) 16 (10), కె.అశ్విన్ హెబ్బర్ (కెప్టెన్) 98 (48), మున్నంగి అభినవ్ 0 (1), జి.సాయి పూర్ణ తేజ 77 (37) నాటౌట్, ఎమ్.ధీరజ్ కుమార్ 4 (5) నాటౌట్

ఎక్స్‌ట్రాస్ వైడ్ -4, బైస్ -1 మొత్తం 5రాయలసీమ బౌలింగ్ వివరాలు

పి గిరినాథ్ రెడ్డి 2-19-0జె.సాకేత్ రామ్ 3.5-47-3ఎస్.అశీష్ 4-50-0మాధవ్ రాయుడు 2-28-0

టి.ధీరజ్ కుమార్ రెడ్డి 1-20-0

## వివేకా హత్య కేసు.. ఆ సమయంలో సీబీఐకి ఎందుకు అప్పగించలేదు?'

**విశాఖ.** వైఎస్ వివేకానంద హత్య కేసుకు సంబంధించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ధ్వజమెత్తారు. వివేకానంద హత్య కేసులో లేనిపోని ఆరోపణలు చేసే బదులు.. ఆ కేసును సీబీఐతో విచారణ చేయించడానికి ఎందుకు వెనకడుగు వేస్తున్నారని బొత్స నిలదీశారు. అసలు వివేకా హత్య కేసు చంద్రబాబు హయాంలో జరిగిందని, మరి ఆ సమయంలో ఎందుకు సీబీఐకి అప్పగించలేదన్నారు. వైఎస్ జగన్ హయాంలో ఆ కేసును సీబీఐకి అప్పగించిన విషయాన్ని ఈ సందర్భంగా బొత్స గుర్తు చేశారు. మరి ఇప్పుడు కూడా చంద్రబాబు ప్రభుత్వం ఆ కేసును ఎందుకు సీబీఐకి అప్పగించడం లేదని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 14 నెలలైందని, మరి వివేకా హత్య కేసును సీబీఐకి అప్పగించకుండా ఎందుకు జాప్యం చేస్తున్నారన్నారు. ఈరోజు(శనివారం, ఆగస్టు 9) విశాఖ నుంచి మాట్లాడిన బొత్స.. వివేకా హత్య కేసులో ఆధారాలుంటే బయటపెట్టొచ్చు కదా అని బాబును సూటిగా ప్రశ్నించారు. '14 నెలలు నుంచి చంద్రబాబు ఏమి చేస్తున్నారు. సిగ్గు లేకుండా చంద్రబాబు మాట్లాడుతున్నారు. ఎన్నికలు కోసమే వివేకానంద హత్య గురించి మాట్లాడుతున్నారు. వచ్చే నాలుగు ఏళ్ళు ఇదే అంశం చంద్రబాబు మాట్లాడుతారు' అంటూ మండిపడ్డారు.

## తిరంగాయాత్రలు, మౌన ర్యాలీలతో స్వాతంత్ర్య వేడుకలు

**విజయవాడ :** రేపటి నుంచి ఏపీవ్యాప్తంగా తిరంగా ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు బీజేపీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తెలిపారు. శనివారం మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి బీజేపీ నేతలతో పీవీఎన్ మాధవ్ ఆడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవ్ మీడియాతో మాట్లాడారు. ఆగస్టు 14వ తేదీ నుంచి దేశ విభజన గాయాన్ని పురస్కరించుకుని మౌన ప్రదర్శనలు చేపడుతున్నట్లు వెల్లడించారు. రేపటి నుంచి మండల, జిల్లా స్థాయిలో తిరంగా ర్యాలీ నిర్వహించాలని సూచించారు పీవీఎన్ మాధవ్. ఆజాదికా అమృత మహోత్సవం నుంచి బీజేపీ పరంగా ప్రతి సంవత్సరం తిరంగాయాత్రలు నిర్వహిస్తున్నామని వ్యాఖ్యానించారు. రేపటి నుంచి 14వ తేదీ వరకు తిరంగాయాత్రలు చేపడుతున్నట్లు తెలిపారు. తిరంగాయాత్రలు నిర్వహిస్తూ స్థానికంగా స్వాతంత్ర్య సమర యోధుల విగ్రహాలను పరిశుభ్రం చేయాలని సూచించారు. స్వాతంత్ర్య సమర యోధుల కుటుంబాల వద్దకు వెళ్లి అక్కడ స్వాతంత్ర్య సమర యోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి అంజలి ఘటించాలని దిశానిర్దేశం చేశారు పీవీఎన్ మాధవ్ . వీర మరణం పొందిన సైనికుల కుటుంబాలను పరామర్శించి, అంజలి ఘటించాలని సూచించారు. ఆగస్టు 14వ తేదీ దేశ విభజన జరిగిన రోజును.. ఒక కాళరాత్రిగా జాతీయ వాదులం అందరం భావిస్తామని చెప్పుకొచ్చారు. అందువల్ల ఆ రోజు జిల్లా స్థాయిలో విభజన సమయంలో ఏర్పడిన పరిస్థితులపై ఒక ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయాలని మార్గనిర్దేశం చేశారు. ఈనెల(ఆగస్టు) 14వ తేదీ సాయంత్రం క్యాండిల్ లేదా కాగడాలను చేత బూని మౌన ర్యాలీలు నిర్వహించి ర్యాలీ అనంతరం ప్రజలనుద్దేశించి మాట్లాడాలని సూచించారు పీవీఎన్ మాధవ్. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున యువత, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలను భాగస్వామ్యం చేసే విధంగా కార్యాచరణ రూపొందించాలని పీవీఎన్ మాధవ్ పిలుపునిచ్చారు. ఈ నెల 13వ తేదీ నుంచి 15వ తేదీ వరకు జాతీయ జెండాను బీజేపీ శ్రేణులు తమ ఇళ్లపై కుటుంబ సభ్యులతో కలసి పతాక ఆవిష్కరణలు చేసి సెల్ఫీ తీసుకోవాలని సూచించారు. బీజేపీ పార్టీ కార్యాలయంలో, బహిరంగ ప్రదేశాల్లో పతాక ఆవిష్కరణలకు స్థానికులను భాగస్వామ్యం చేసి ఒక పండుగ వాతావరణంలో ఆగస్టు 15 వేడుకలు నిర్వహించాలని పీవీఎన్ మాధవ్ సూచించారు.

## మద్యం కేసులో జగన్ ఫ్యామిలీ

-మొదటిపేజీ తరువాయి

సైతం ప్రముఖంగా వినిపించాయి.తొలి ఛార్జ్ షీట్లో జగన్మోహన్ రెడ్డి పేరు ప్రస్తావనకు తరచూ వచ్చింది. దీంతో అంతిమ లబ్ధిదారుడు ఆయనేనన్న టాక్ వినిపించింది. జగన్ అరెస్టు జరుగుతుందని కూడా ప్రచారం జరిగింది. అయితే ఇది రాజకీయ కక్షపూరిత కేసుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమానించింది. ఈ కేసు నిలబడదని కూడా చెప్పుకొచ్చింది. కానీ ప్రత్యేక దర్యాప్తు బృందం లోతైన విచారణ చేపట్టింది. ఈ నేపథ్యంలో లిక్కర్ కుంభకోణంలో ఉన్న నిందితులకు సంబంధించిన చిత్రాలు, వీడియోలు సోషల్ మీడియాలో దర్శనం ఇచ్చాయి. ఈ కేసులో నిందితుడిగా ఉన్న వెంకటేష్ నాయుడు డబ్బుల నోట్ల కట్టలు లెక్కబెడుతూ కనిపించిన వీడియో ఒకటి బయటకు వచ్చింది. మరోవైపు చార్టెడ్ ఫ్లైట్లో ప్రముఖ హీరోయిన్ తో ఉన్న సెల్ఫీ కూడా హల్చల్ చేసింది.

# రొయ్యల సాగుకు అమెరికా షాక్

**ఏలూరు :** అమెరికా రొయ్యల దిగుమతులపై అదనంగా 25% సుంకం విధించడంతో భారతదేశంలోని ఆక్వా రైతులకు, వ్యాపారులకు భారీ దెబ్బ తగిలింది. ఈ కొత్త సుంకాల వల్ల దేశంలో రొయ్యల సాగు రంగం భవిష్యత్తుపై తీవ్ర ఆందోళన నెలకొంది. మన రొయ్యల ధరలు పెరిగితే, ఈక్వెడార్ లాంటి దేశాలు ఆ అవకాశాన్ని అందిపుచ్చుకోవడానికి సిద్ధంగా ఉన్నాయి. ఈ సంక్షోభం నుంచి బయటపడాలంటే భారత్ ఎలాంటి చర్యలు తీసుకోవాలి?ఇప్పటికే మన దేశ రొయ్యల ఎగుమతులపై అమెరికా 8% వరకు యాంటీ-డంపింగ్, కౌంటర్‌వైలింగ్ సుంకాలను విధిస్తోంది. ఇప్పుడు కొత్తగా విధించిన 25% సుంకం కలవడంతో మొత్తం పన్ను భారం 33%కి పెరిగింది. అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏప్రిల్ 2న ఈ టారిఫ్‌లను ప్రకటించడానికి ముందు ఈ సుంకం కేవలం 7.5% మాత్రమే ఉండేది.2011 నుంచి 2023 వరకు, భారత రొయ్యల సాగు రంగం ఏటా సగటున 18% వృద్ధిని నమోదు చేసింది. ఈ అద్భుతమైన వృద్ధికి ప్రధాన కారణం ఎగుమతులే. ముఖ్యంగా అమెరికా నుంచి ఉన్న అధిక డిమాండ్ ఈ వృద్ధికి కీలక పాత్ర పోషించింది.2023-24లో భారతదేశం అమెరికాకు వి2.5 బిలియన్ల విలువైన రొయ్యలను ఎగుమతి చేసింది. ఇది అమెరికా మొత్తం రొయ్యల దిగుమతుల్లో దాదాపు 38% వాటా. ఈక్వెడార్ (21%), ఇండోనేషియా (17%), వియత్నాం (11%) మన తర్వాత స్థానాల్లో ఉన్నాయి.అయితే, ఇప్పుడు పోటీ తీవ్రంగా మారింది. ఈక్వెడార్ ప్రస్తుతం 18% సుంకాన్ని మాత్రమే ఎదుర్కొంటోంది. ఇండోనేషియాకు 35% నుంచి 25.3%కి, వియత్నాంకు 46% నుంచి 20%కి సుంకాలు తగ్గాయి.భారత్‌కు మాత్రం సుంకం 33%కి చేరడంతో, మన అతిపెద్ద పోటీదారు అయిన ఈక్వెడార్‌తో పోలిస్తే 14-15 శాతం ప్రతికూలత ఏర్పడింది. ఈ భారీ సుంకాల అంతరం అమెరికా మార్కెట్‌లో మన పోటీతత్వాన్ని, వాటాను తగ్గించే ప్రమాదం ఉంది. దీనివల్ల మన ఎగుమతిదారులు, ప్రాసెసింగ్ కంపెనీలు, రైతులపై తీవ్ర ఒత్తిడి పడుతుంది.ఈ సుంకాల పెంపుకు ముందే భారత దేశంలో రొయ్యల రైతులు అధిక ఉత్పత్తి ఖర్చులతో సతమతమవుతున్నారు. మొత్తం ఉత్పత్తి ఖర్చులో 60% వరకు రొయ్యల మేతకే పోతుంది. గత మూడేళ్లలో మేత ధరలు 25-30% పెరిగాయి. దీనికి కారణం చేపల పిండి, సోయాబీన్ వంటి మేత పదార్థాల ధరలు పెరగడం, రూపాయి విలువ తగ్గడం.తెల్ల రొయ్య సాగు చేసే చిన్న, మధ్య తరగతి రైతులకు సగటు ఉత్పత్తి ఖర్చు కిలోకు ?280- ?300కి చేరింది. అయితే, కిలో సగటు అమ్మకపు ధర ?340 నుంచి ?360 మధ్య ఉంది. దీంతో లాభాలు చాలా తక్కువగా ఉన్నాయి. ఒకవేళ అమ్మకపు ధర ?280 కన్నా తగ్గితే, చాలా మంది రైతులు నష్టాల్లో కూరుకుపోతారు.ప్రస్తుతం పండుగల డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని ఎగుమతి కోసం స్టాక్ చేస్తున్న నేపథ్యంలో, భారత ఎగుమతిదారులు ఈ అదనపు సుంకాల భారాన్ని భరించాల్సి రావచ్చు. ఇది వారి లాభాలను మరింత తగ్గిస్తుంది. చివరికి ఈ ప్రభావం తక్కువ లాభాలతో పనిచేస్తున్న రైతులపై పడుతుంది.ఈ సంక్షోభం దేశంలో రొయ్యల సాగుకు కేంద్రంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తుంది. మన రాష్ట్రం దేశంలో మొత్తం రొయ్యల ఉత్పత్తిలో 82% కంటే ఎక్కువ వాటాను కలిగి ఉంది.

# విజయవాడ నగరానికి మెట్రోను తెచ్చాం

– 4వ డివిజన్‌లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎంపీ. కేశినేని శివనాథ్, తూర్పు నియెజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్

**అంకుశం ప్రతినిధి విజయవాడ: ఆగస్టు 9:** గత టీడీపీ హాయంలోనే విజయవాడ నగరం అభివృద్ధి జరిగిందని, ఇప్పుడు కూడా కూటమి ప్రభుత్వ హాయంలోనే విజయవాడ నగరం అభివృద్ధి చేస్తున్నామని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. శనివారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 4వ డివిజన్‌లోని తిమ్మరుసు వారు వీధిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం జరిగింది. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ హజరై ప్రతి ఇంటికి వెళ్ళి ఏడాది కూటమి ప్రభుత్వ హాయంలో అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. అనంతరం డివిజన్‌లో రూ.కోటి ఏడు లక్షలు రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులకు ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామమోహన్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ





కేశినేని శివనాథ్ మాట్లాడుతూ గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హాయంలో రోడ్ల నిర్మాణ గురించి పట్టించుకోలేదన్నారు. అందువల్ల రహదారులు అన్ని గుంతలు పడ్డాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని రహదారుల నిర్మాణ పనులను చేపట్టామన్నారు. ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని అన్ని రహదారులను నిర్మాణం చేస్తున్నామని చెప్పారు. మెట్రో నిర్మాణంతో పాటుగా నగరంలో ఫ్లైవోవర్ల నిర్మాణం చేయనున్నామని చెప్పారు. పున్నమిఘాట్ వరకు హైవేఎక్స్‌ప్రెస్‌ను అభివృద్ధి చేయాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కారి చెప్పారన్నారు. కృష్ణలంకలోని సబ్‌వేలను కూడా పరిశీలించామని, ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఉండేలా అన్ని చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొప్పన భవకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ సంప్రదాయాలను రాబోయే తరాలకు అందించాలి

## – శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్

**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి, ఆగస్టు 9:** ఆదివాసీల జీవన విధానం సమాజానికి ఆదర్శం కావాలని.. వారి సంప్రదాయాలను రాబోయే తరాలకు అందించాలంటూ.. జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అన్నారు. శనివారం గోరంట్ల ప్రభుత్వ గిరిజన గురుకుల బాలికల పాఠశాలలోప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఆదివాసీలు ప్రకృతితో ఏకీభవించి జీవన సౌహార్దంతో ఉంటారని, వారి జీవన విధానం సమాజానికి ఆదర్శమని అన్నారు. వారసత్వ భాష, నృత్యం, సంప్రదాయాలు, వ్యవసాయ పద్ధతులు వంటి వాటిని రాబోయే తరాలకు అందించాల్సిన బాధ్యత మన అందరి పై ఉందని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన తొలి వీరులు గిరిజనులేనని గుర్తుచేశారు. ఆధునిక సమాజంలో కూడా గిరిజనుల అభివృద్ధి మిగతా వర్గాలతో సమానంగా జరగాలని, ఈ దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. జిల్లాలోని గిరిజన హాస్టళ్లకు సెంట్రల్ ఫండ్స్, స్టేట్ ఫండ్స్, సిఎస్ఆర్ నిధుల



ద్వారా సౌకర్యాల అభివృద్ధి, మరమ్మతులు జరుగుతున్నాయన్నారు. . రహదారి నిర్మాణం, భూసేకరణ, హాస్టల్ మరమ్మతులు తదితర సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ, జిల్లా సంక్షేమ అధికారి మోహన్ రామ్, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## సర్వే నివేదికల ఆధారంగా మాపై ఒత్తిళ్లు తేవడం తగదు!

– 'దీపం-2' కింద ఇప్పటికే 2 కోట్ల సిలిండర్లు డోర్ డెలివరీ చేశాం

– ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనాథ్ రెడ్డి



**అంకుశం ప్రతినిధి విజయవాడ, ఆగస్టు 9:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'దీపం-2' పథకం కింద ఇప్పటి వరకు 2 కోట్ల గ్యాస్ సిలిండర్లను లబ్ధిదారులకు డోర్ డెలివరీ చేసినట్లు ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కె.శ్రీనాథ్ రెడ్డి తెలిపారు. భవిష్యత్తులో ఈ పథకాన్ని మరింత విజయవంతంగా అమలు చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా వున్న 1200 ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్లంతా ప్రభుత్వానికి వెన్నుదన్నుగా నిలుస్తామని ప్రకటించారు. గ్యాస్ సిలిండర్ల డోర్ డెలివరీ విషయంలో ఎదురవుతున్న సమస్యలపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ సౌరభ్ గౌర్ తమ అసోసియేషన్ ముఖ్య నాయకులతో ప్రత్యేకంగా చర్చించారని, ఈ సందర్భంగా తమ సమస్యలను కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లామని శ్రీనాథెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 'ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా వినియోగదారుల అభిప్రాయాలను సేకరించడం, ఆ నివేదికల ఆధారంగా అన్ని జిల్లాల్లో అధికారులు ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్లపై ఒత్తిడి తెస్తుండటంతో మా వర్క్ ఫోర్స్ పై ప్రతికూల ప్రభావం పడుతోంది. జిల్లాల్లో అధికారుల ఒత్తిళ్లు ఇలాగే కొనసాగితే గ్యాస్ సిలిండర్ల డోర్ డెలివరీ విధానం ఇబ్బందుల్లో పడే ప్రమాదం వుంది. అప్పుడు వినియోగదారులే స్వయంగా గోడౌన్ల వద్దకు, లేదా డెలివరీ ఆటోల వద్దకు వచ్చి సిలిండర్లను తీసుకువెళ్లాల్సి రావచ్చు. ప్రభుత్వం దయచేసి ఈ పరిస్థితిని అర్థం చేసుకోవాలి' అని ఆయన కోరారు. తమ సమస్యల పట్ల కమిషనర్ సానుకూలంగా స్పందించారని ప్రకటనలో శ్రీనాథ్ రెడ్డి వివరించారు.

## అనురాగ బంధాలను పెంపొందించే పండుగ రాఖీ

– రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

– క్యాంప్ కార్యాలయంలో మంత్రి వర్యులకు రాఖీ కట్టిన మహిళలు

**అంకుశం ప్రతినిధి అమరావతి ఆగస్టు 9:** తెలుగింటి ఆడపడచులందరికీ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సోదరీ, సోదరుల మధ్య ఆత్మీయతలు, అనురాగాలకు ప్రతీకగా నిలిచే పండుగ రక్షా బంధన్ అని అన్నారు. సోదర భావానికీ సహోదర తత్వానికీ సోదర, సోదరీమణుల బంధానికీ తార్కాణంగా నిలుస్తోందని, జీవితాంతం ఒక సోదర బంధం అండగా ఉండాలని ఆడబిడ్డలు కోరుకునే పండుగ అని అన్నారు.



రక్తం పంచుకున్న సోదరుల జీవితాల్లో విజయాలు కలగాలని మహిళా మూర్తులందరు ఆకాంక్షిస్తారని, రక్షాబంధన్ పండుగ మన సంస్కృతీ సంప్రదాయానికీ సంబంధిత ఔన్నత్యానికీ నిదర్శనమని తెలిపారు. మహిళా సాధికారత సాధించేందుకు, ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పటికే సమగ్ర చర్యలు తీసుకుందని, పటిష్ట ప్రణాళికలు అమలు చేస్తోందన్నారు. సామాజిక, రాజకీయ, విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాలలో విస్తృత అవకాశాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం దృఢ నిశ్చయంతో పనిచేస్తుందని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు.

## తిరుమల వెంకన్న ఆలయంలో వైభవంగా శ్రావణ ఉపకర్మ

**అంకుశం న్యూస్ తిరుమల ఆగస్టు 9:** తిరుమల శ్రీవారి ఆలయంలో శనివారం శ్రావణ పౌర్ణమి సందర్భంగా శ్రావణ ఉపకర్మ-నూతన యజ్ఞోపవీత ధారణ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఇందులో భాగంగా ఉదయం 6 గంటలకు శ్రీ కృష్ణస్వామివారిని శ్రీ భూవరహస్వామివారి ఆలయానికి ఊరేగింపుగా తీసుకువచ్చి స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరి నీళ్లు, పసుపు, చందనంలతో అర్చకులు అభిషేకించారు. అనంతరం స్వామివారికి నూతన యజ్ఞోపవీతాన్ని సమర్పించి, ఆస్థానం నిర్వహించారు. అటు తరువాత





శ్రీకృష్ణస్వామివారు ఊరేగింపుగా శ్రీవారి ఆలయానికి తిరిగి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో పారుపత్తేదార్ హిమంతగిరి, అర్చకులు, ఇతర ఆలయ సిబ్బంది పాల్గొన్నారు

## రక్షా బందన్ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు

– సోదర సోదరీమణుల ఆత్మీయ బంధానికి ప్రతీక రక్షాబంధన్

– జిల్లా ఎస్పీ పి.జగదీష్



**అంకుశం క్రైమ్ న్యూస్ ఆగస్టు 9:** జిల్లాలోని సోదర సోదరీమణులందరికీ జిల్లా ఎస్పీ పి.జగదీష్ రాఖీ పౌర్ణమి రక్షా బంధన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అక్కాతమ్ముళ్ల, అన్నాచెల్లెళ్ల అనుబందానికి ప్రతీక ఈ రక్షా బందన్ అని అన్నారు.. ఈ మంచి అనుబంధాన్ని, ఆప్యాయతను పర్వదినాన్ని ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. రాఖీ పండుగ భారతీయ సంస్కృతిలో ప్రత్యేక స్థానం కలిగి ఉందని... రక్షణగా, అండగా నిలిచే సోదరుడికి రాఖీ కట్టి క్షేమంగా... సుఖసంతోషాలతో ఉండాలని సోదరీమణులుకోరుకుంటారన్నారు. సోదర సోదరీ మణుల మధ్యన ప్రేమానురాగాలకు సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారన్నారు. అక్కాతమ్ముళ్ల, అన్నా చెల్లెల ఆత్మీయ అనుబంధానికి ప్రతీక అని.. వీరి అనురాగానికి సంకేతమైన ఈ పండుగను ఇంటిల్లిపాది సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఎస్పీ పి జగదీష్ కోరారు.


## పోతరాజు వారి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఆకుపాటి



**కనిగిరి ఆగస్టు 9 అంకుశం న్యూస్:** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని ప్రముఖ జ్యువెలరీ వ్యాపారస్తులు పోతరాజు వెంకటరత్నం కుమారులు, ఒంగోలు సిటీ ప్రముఖ ఎముకలు, కీళ్ల వైద్య నిపుణులు డాక్టర్ పోతరాజు శ్రీనాథ్ నూతన గృహప్రవేశం కార్యక్రమంలో ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకు పాటి వెంకటేష్ పాల్గొని డాక్టర్ శ్రీనాథ్ కు శుభాకాంక్షలు తెలిపి, శ్రీనాథ్ కుటుంబ సభ్యుల చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో నీరు కట్టు నాయబ్ రసూల్, గద్దే సుధాకర్, గద్దె శేషు, గుర్రం వెంకటేశ్వర్లు, పిడుగు శ్రీనివాసులు, వాయినేని రాఘవ, పాలపర్తి రమణయ్య, గాడి మహేంద్ర, పుప్పాల రామ్మూర్తి, తదితర బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, స్నేహితులు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని డాక్టర్ శ్రీనాథ్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా జరిగిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి జయంతి వేడుకలు

**అంకుశం న్యూస్ ధర్మవరం ఆగస్టు 9:** పట్టణంలోని శ్రీనివాస నగర్ లో వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారి జయంతి వేడుకలను అర్చకులు రాజేష్ ఆచార్యులు, ఆలయ కమిటీ చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్, జింక రాజేంద్రప్రసాద్ తదితరులు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నరు. స్వామివారిని వివిధ ఆభరణాలతో, వెండి ఆభరణాలతో, వివిధ పూలమాలలతో విశేష అలంకరణ గావించారు. అనంతరం రక్షాబంధన్ వేడుకలను కూడా ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తాదులు విశేషంగా పాల్గొన్నారు.



## చేనేత కు కూటమి ప్రభుత్వం కానుక....నేతన్న భరోసా

– సీనియర్ నేతన్న కు సత్కారం!

– టీడీపీ నాయకులు పల్లెం కృష్ణ...

**అంకుశం న్యూస్ ధర్మవరం ఆగష్టు 9:** ప్రస్తుతం మన రాష్ట్ర ప్రభుత్వం చేనేత సంక్షేమ%శీ% కోసం నేతన్న భరోసా పథకం కింద రూ 25 వేలు ఇస్తామని ప్రకటించడం కూటమి ప్రభుత్వం ప్రగతి కి నిదర్శనం అని ధర్మవరం 15 వార్డు టీడీపీ చేనేత నాయకులు పల్లెం కృష్ణ పేర్కొన్నారు. ఇటీవలె చేనేత దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగిందని నేతన్న కష్టాలు గమనించిన కూటమి ప్రభుత్వం, ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నేతన్న భరోసా ప్రకటించడం పట్ల వారు హర్షం ప్రకటించారు. ఈ సందర్భంగా సీనియర్ నేతన్న ను సత్కరించారు.




## గోవిందరాజస్వామివారి ఆలయంలో ఘనంగా శ్రావణ ఉపకర్మ

**అంకుశం న్యూస్ తిరుపతి ఆగస్టు 9:** తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో శ్రావణ పౌర్ణమి సందర్భంగా శ్రావణ ఉపకర్మ వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం 6.30 గంటలకు శ్రీ గోవిందరాజస్వామివారు, శ్రీ కృష్ణ స్వామివారిని కపిలతీర్థంలోని ఆళ్వార్‌తీర్థంకు ఊరేగింపుగా తీసుకువెళ్ళి, స్నపన తిరుమంజనం, హెూమం, ఆస్థానం నిర్వహించారు.సాయంత్రం 4.30 గంటలకు శ్రీ భూ సమేత గోవిందరాజస్వామివారు ఆర్.ఎస్. మాడ వీధిలోని శ్రీ వైఖానసాచార్యులు ఆలయంలో ఆస్థానం నిర్వహించి, అనంతరం తిరిగి ఆలయానికి చేరుకుంటారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి, ఆలయ డిప్యూటీ ఈవో శ్రీమతి వి.ఆర్. శాంతి, ఏఈఓ ఏవీ నారాయణ చౌదరి, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# సోదరుల అండతోనే రాజకీయంగా ఎదిగా వారి సహకారం అద్భుతం




- పరిటాల వారి ఇంట రక్షాబంధన్ సందడి
- తన సోదరులకు రాఖీ కట్టిన ఎమ్మెల్యే పరిటాల సునీత
- మాస్టర్ పరిటాల రవీంద్రకు రాఖీ కట్టిన సోదరీమణులు

**అంకుశం న్యూస్ అనంతపురం ఆగస్టు 9:** రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఇంట.. రక్షా బంధన్ సందడి కనిపించింది. అనంతపురంలోని తన నివాసంలో కుటుంబసభ్యులతో కలిసి రాఖీ పౌర్ణమి ఘనంగా జరుపుకున్నారు. సోదరులు ధర్మవరపు బాలాజీ, మురళీ, కిరణ్, రాజా తదితరులకు ఎమ్మెల్యే సునీత రాఖీలు కట్టారు. మిఠాయిలు తనిపించి తన ప్రేమను చాటుకున్నారు. సోదరులు ఎమ్మెల్యే సునీత పాదాలకు నమస్కారం చేసి ఆశీర్వాదం తీసుకున్నారు. అలాగే కార్యాలయ సిబ్బంది, గన్ మెన్లకు రాఖీ కట్టారు. మాస్టర్ పరిటాల రవీంద్రకు సోదరీమణులు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత రాప్తాడు నియోజకవర్గ ప్రజలకు, పరిటాల అభిమానులకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. వీరంతా ఒక ఎమ్మెల్యేగానే కాకుండా సోదరిగా భావించి ప్రతి క్షణం నా వెంట నడుస్తుంటారన్నారు. రాజకీయాల్లోకి ఇంత ధైర్యంగా నిలబడ్డానంటే ప్రజాభిమానంతో పాటు ఇలాంటి సోదరుల సహకారమేనన్నారు. ప్రతి ఇంట్లో మహిళకు రక్షణగా ఒక సోదరుడు ఉండటం అదృష్టమన్నారు. రాష్ట్రంలో ప్రతి ఆడబిడ్డ సంరక్షణ, సంక్షేమం కోసం కూటమి ఆధ్వర్యంలోని ఈ ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే సునీత అన్నారు...

# ఈదులవంక కల్వర్టును యుద్ధప్రాతిపదికన మరమ్మతు చేయండి

- ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ ప్రకటన
- అధికారులతో కలిసి వర్షానికి తెగిపోయిన కల్వర్టు పరిశీలన




**అంకుశం న్యూస్ ధర్మవరం ఆగస్టు 9:** ముదిగుబ్బ మండలం మల్లేపల్లి రోడ్డులో తెగిపోయిన ఈదులవంక కల్వర్టు మరమ్మతు పనులను యుద్ధప్రాతిపదికన చేపడుతామని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ తెలిపారు. గురువారం రాత్రి కురిసిన వర్షాలకు ఈ కల్వర్టు తెగిపోవడంతో.. 15 గ్రామాలకు రాకపోకలు ఆగిపోయాయి. ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో పరిటాల శ్రీరామ్ అధికారులతో కలిసి కల్వర్టును పరిశీలించారు. పంచాయతీరాజ్ డీ.ఇ శ్రీరాములు, తహసీల్దార్ నారాయణస్వామి కలిసి కూలిపోయిన కల్వర్టును నిశితంగా పరిశీలించారు. దీని మరమ్మతులకు ఎంత మేర ఖర్చవుతుంది.. ఎంత నిధులు అవసరం..నిధులు వచ్చాక ఎన్ని రోజులకు పనులు పూర్తి చేస్తారు వంటి అంశాల గురించి తెలుసుకున్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ కు ప్రతిపాదనలు పంపాలని శ్రీరామ్ అధికారులకు సూచించారు. తాను కలెక్టర్ తో ప్రత్యేకంగా మాట్లాడుతామని అన్నారు. ప్రస్తుతం కల్వర్టు దెబ్బతినడం వలన ఈ మార్గంలో ప్రయాణం చేసే 15గ్రామాల ప్రజలు మలకవేముల క్రాస్ మీదుగా వెళ్లాల్సి వస్తోందని శ్రీరామ్ అన్నారు. మండల కేంద్రానికి రావాలంటే మరో పది కిలోమీటర్లు చుట్టేసుకుని రావాల్సి ఉంటోందన్నారు. దినపత్రికల్లో తెలిపినట్టు 19ఏళ్ల క్రితం టీడీపీ ప్రభుత్వం హయాంలో పీ.ఎం.జీ.ఎస్.వై పథకం కింద రూ.621.38 లక్షల నిధులు ఖర్చు చేసి ఈ రోడ్డు నిర్మించారన్నారు. 2020లో కురిసిన తుపానుతో మద్దిలేరు వాగు ఉప్పొంగి నీటి ఉద్ధృతికి పూర్తిగా కొట్టుకుపోయిందన్నారు. అధికారులు తాత్కాలికంగా రాళ్లు, మట్టివేసి మరమ్మతులు చేసినా రెండోసారి అధిక వర్షాలకు మట్టి కొట్టుకుపోయి అంచులు విరిగిపడ్డాయన్నారు. గత ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపకుండా మళ్లీ తాత్కాలికంగా మరమ్మతులు చేసి వదిలేయడం వలన సమస్య వచ్చిందన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని.. త్వరలోనే మరమ్మతు పనులు ప్రారంభమవుతాయని శ్రీరామ్ తెలిపారు...

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

: అర్బన్ కార్యాలయంలో 6 మందికి 6.47 లక్షలు చెక్కులు అందజేత




**అంకుశం న్యూస్ అనంతపురం, ఆగస్టు 09 :** అనంతపురం జిల్లా అనంతపురం నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా14 నెలల కాలంలోనే ఒక్క అనంతపురం అర్బన్ నియోజకవర్గానికే రూ.1.75 కోట్లు సీఎంఆర్ఎఫ్ నిధులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంజూరు చేశారని.. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. శనివారం అర్బన్ టిడిపి కార్యాలయంలో ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. మొత్తం ఆరు మందికి రూ.6.50 లక్షలు చెక్కులు అందజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఎమ్మెల్యే దగ్గుపాటికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ అనంతపురం నగరంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నారని.. అడిగిన వెంటనే సాయం చేస్తున్నారని అన్నారు. గత ఐదేళ్ల కాలంలో ఎక్కడ చూసినా గుంతలు రోడ్లు కనిపించేవని.. కానీ ప్రస్తుతం లోటు బడ్జెట్ లో ఉన్నప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా రోడ్లు మరమ్మతులు చేశారన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ద్వారా లక్షకు పైగా ఇళ్ల వద్దకు మేము వెళ్లామని.. ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించామన్నారు. ప్రజల నుంచి కూడా మంచి స్పందన వచ్చిందన్నారు. తొలి సంతకం ద్వారానే ఐదు కీలక హామీలు నెరవేర్చడంతో పాటు 47 వేల కోట్ల రూపాయలు బీసీలకు కేటాయించారన్నారు. పదివేల కోట్ల రూపాయలు తల్లికి వందనం ద్వారా అందించారన్నారు. రైతు సంక్షేమం కోసం అన్నదాత సుఖీభవ కింద ఒక్కో రైతుకు 7వేల రూపాయలు అందించినట్లు వివరించారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఉంటుందని స్పష్టం చేశారు. రాష్ట్రానికి 9.50 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకొచ్చి.. 8.50లక్షల ఉద్యోగాలు కూడా ఇప్పటికే ఇచ్చారన్నారు. 2027 కి పోలవరం పూర్తి చేస్తామని.. అమరావతిని ప్రపంచంలోనే ఒక ఆదర్శ రాజధానిగా తీర్చిదిద్దుతామన్నారు. మరో నాలుగేళ్లలో రాష్ట్రంలో మరింత అభివృద్ధి సంక్షేమాన్ని చూస్తారన్నారు. అత్యంత వెనుకబడిన అనంతపురం జిల్లాలో హంద్రీనీవా కాల్వను 1800క్యూసెక్కుల నుంచి 3600 క్యూసెక్కులకు సామర్థ్యాన్ని పెంచారన్నారు. 100 రోజుల్లోనే ఈ పనులు పూర్తి చేసి రికార్డు సృష్టించారన్నారు. అర్బన్ నియోజకవర్గంలో సమస్యకు కూడా ముగింపు పలబోతున్నామని.. అక్టోబర్ రెండు నాటికి అక్కడ చెత్త లేకుండా చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రాఖీ పౌర్ణమి వేడుకల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

- ఎమ్మెల్యే దగ్గుపాటికి రాఖీ కట్టేందుకు పెద్ద ఎత్తున వచ్చిన మహిళలు



**అంకుశం న్యూస్ అనంతపురం ఆగస్టు 9 :** అనంతపురం జిల్లా అనంతపురం నియోజకవర్గంలో గత ఎన్నికల్లో నా విజయంలో మహిళల పాత్ర చాలా కీలకంగా ఉందని వారు ఎంతో చైతన్యం ఓటు వేసి నన్ను గెలిపించారని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఈ నాలుగేళ్లలో వారికి అన్ని విధాలుగా మేలు చేసే విధంగా పని చేస్తానని రక్షా బంధన్ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. అర్బన్ టీడీపీ కార్యాలయంలో శనివారం రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యేకు రాఖీ కట్టేందుకు మహిళలు పెద్ద ఎత్తున తరలిరావడంతో సందడి వాతావరణం కనిపించింది. ముందుగా ఎమ్మెల్యే నివాసంలో తన సోదరీమణులు ప్రతిమ, నిత్యలు రాఖీలు కట్టి, స్వీట్ తినిపించి అనంతరం ఎమ్మెల్యే దగ్గుపాటి వద్ద ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యేకు బ్రహ్మకుమారీలు రాఖీ కట్టి మిఠాయిలు తినిపించారు. తెలుగు మహిళలు భారీగా తరలివచ్చి ఎమ్మెల్యేకు రాఖీలు కట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి అందరితో ఆప్యాయంగా మాట్లాడుతూ పలు అంశాల గురించి చర్చించారు. ఈసందర్భంగా ఆయన అర్బన్ నియోజకవర్గంలోని మహిళలందరికీ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. గడిచిన ఎన్నికల్లో మహిళలు నన్ను దీవించి భారీ మెజార్టీతో గెలిపించారని.. వారికి రుణపడి ఉన్నానన్నారు. వారికి ఏ కష్టం ఉన్నా ఎలాంటి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. అర్బన్ నియోజకవర్గంలో మహిళల భద్రత, ప్రశాంత వాతావరణం చాలా ముఖ్యమన్నారు. దీనికి అనుగుణంగా తమ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. రానున్న రోజుల్లో వారికి మేలు చేసే విధంగా పని చేస్తానని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు.

## ధర్మవరం అక్కా, చెల్లెమ్మలకు రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ యువనేత పరిటాల శ్రీ రామ్!

- రక్షా బంధన్ వేడుకల్లో ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్
- పార్టీ కార్యాలయంలో రక్షా బంధన్ సందడి.



**అంకుశం న్యూస్ ధర్మవరం ఆగస్టు 9:** నియోజకవర్గంలో అక్క చెల్లెమ్మలకు సరైన ఉపాధి చూపించాలని.. దీనికి నాతో పాటు ప్రభుత్వం కూడా కట్టుబడి ఉందని తెలుగుదేశం పార్టీ ధర్మవరం నియోజకవర్గ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ఈ సందర్భంగా ధర్మవరం టీడీపీ కార్యాలయంలో రక్షా బంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి. పరిటాల శ్రీరామ్ కు తెలుగుదేశం పార్టీ మహిళా నేతలు, పట్టణానికి చెందిన పలు వర్గాలకు చెందిన మహిళలు రాఖీలు కట్టారు. మహిళలు పెద్ద ఎత్తున తరలి రావడంతో కార్యాలయంలో సందడి వాతావరణం కనిపించింది. శ్రీరామ్ ప్రతి ఒక్కర్నీ ఆప్యాయంగా పలుకరిస్తూ... తనకన్న చిన్న వయసు ఉన్న వారిని ఆశీర్వదించారు. తనకన్న పెద్ద వయసు ఉన్న వారు శ్రీరామ్ ను ఆశీర్వదించారు. ఈసందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ అన్న చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా జరుపుకునే రాఖీ పండుగ వేళ ఇంత మంది మహిళల ప్రేమను చూడటం ఆనందంగా ఉందన్నారు. వీరికి కొంత మేర తాను రుణపడి ఉన్నారన్నారు. చేనేత వృత్తిలో మహిళలది కీలక పాత్ర ఉందన్నారు. అయితే చాలా మందికి ఇటీవల ఉపాధి లేక ఇబ్బంది పడుతున్నామని చెప్పారన్నారు. వీరి కోసం గార్మెంట్స్ తరహా పరిశ్రమలు తీసుకురావడంతో పాటు పలు ప్రతిపాదనలు ఉన్నాయన్నారు. వీటిపై ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు మంత్రి లోకేష్ తో మాట్లాడామన్నారు. త్వరలోనే ఆ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని శ్రీరామ్ స్పష్టం చేశారు. ధర్మవరం నియోజకవర్గంలో ప్రతి అక్క, చెల్లెళ్లకు రక్షా బంధన్ సందర్భంగా శ్రీరామ్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఆయనతో బాటు టీడీపీ నాయకులు కమతం కాటమయ్య, అంబటి సనత్, శ్రీ శైలం పురుషోత్తం గౌడ్, పరిసే సుధాకర్, ఫణి కుమార్, కొత్త పేట ఆది, సందా రాఘవ,తదితరులు పాల్గొని మహిళలు అందరికీ రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలిపారు.

## వైభవంగా పౌర్ణమి గరుడ సేవ.!

- అడ హక్ కమిటీ చైర్మన్ చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్



**అంకుశం న్యూస్ ధర్మవరం ఆగష్టు 9:** పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో ఘనంగా పున్నమి గరుడ సేవలను ఆలయ ఈవో వెంకటేశ్వర్లు, ఆడహాక్ కమిటీ చైర్మన్ చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్, భక్తాదులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఉత్సవ విగ్రహాలకు అర్చకులు కోనేరా చార్యులు, మకరంద బాబు, భాను ప్రకాష్, చక్రధర్లు ప్రత్యేక పూజలు, అర్చనలు, వివిధ అభిషేకాలను నిర్వహించారు. అనంతరం అలంకరణతో కూడిన ఉత్సవ విగ్రహాలను ప్రత్యేక పల్లకిలో ఆసీనులు చేసి దాతలైన చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్, ఆలయ ఈవో వెంకటేశ్వర్లు, భక్తుల నడుమ గోవింద నామ స్మరణతో పట్టణ పురవీధులలో ఊరేగించారు. అనంతరం చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్, ఆలయ ఈవో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తిరుమల తిరుపతిలో ప్రతినెల నిర్వహించే సాంప్రదాయ పద్ధతిలో ధర్మవరం పట్టణంలో కూడా దేశ, రాష్ట్రముల యొక్క సుభిక్షం కొరకు, ప్రజలు సుఖశాంతులతో ఉండాలన్న అదృష్టంతో ఈ పౌర్ణమి గరుడ సేవలను నిర్వహిస్తున్నామని తెలిపారు. దాతల సహాయ సహకారంతోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ముందు ఆసక్తి గల భక్తాదులు గాని, దాతలు గాని ఈ కార్యక్రమాల్లో పాలుపంచుకునేందుకు సేవలో భాగంగా ఆలయ కార్యాలయంలో సంప్రదించవచ్చునని తెలిపారు. పట్టణ పురవీధులలో విచ్చేసిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి కు భక్తాదులు విశేషంగా పూజలు నిర్వహించి, తమ భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తాదులు పాల్గొన్నారు.